నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం
16 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

## ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, ఎం.ఎం.కొండయ్యలకు
# ఆత్మీయ సత్కారం

### అభివృద్ధి అజెండాగా ముందుకు వెళ్తామన్న ఎమ్మెల్యేలు ఇంటూరి, కొండయ్యలు



8 లో...

## త్వరలో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్
# రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు చేస్తాం

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీబాల వీరాంజనేయ స్వామి హామీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వీలైనంత తొందరలోనే రాష్ట్రవ్యాప్తంగా, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రావలసిన రిలీఫ్‌ను మంజూరు చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి హామీ ఇచ్చినట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ తెలియజేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో కలిసి, చిరు సత్కారం చేసిన తర్వాత మంత్రి మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులతో మాట్లాడుతూ ఈరోజే సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించామని, తప్పనిసరిగా అతి తొందరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రావలసిన రిలీఫ్ ను మంజూరు చేస్తామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ మంజూరు చేయకపోవడం అత్యంత దారుణమైన సంఘటనని ఆయన అన్నారు. ఒకపక్క అగ్రకులస్తులతో దళితులు, గిరిజనులు దెబ్బలు



తిని, అవమానపడి ఉన్న వారిపట్ల కూడా,సానుభూతి లేకుండా ప్రభుత్వం నుండి రావలసిన నిధులను కూడా మంజూరు చేయకపోవడం, చాలా బాధాకరమైన సంఘటనని ఎంఎస్‌పిఎస్ నాయకులతో ఆయన అన్నారు. సుజన్ మాదిగ మంత్రితో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో సుమారుగా ఎస్సీ ఎస్టీ కేసుల్లో 6 కోట్లు రావాల్సి ఉందని వాటిని బాధితులకు ఇప్పించే విధంగా సహకరించాలని కోరారు. అదేవిధంగా ఈ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని మంత్రితో అన్నారు. ఈ కార్యక్రమంలో సుజన్ మాదిగతో పాటు, మాదిగ సంక్షేమ పోరాట సమితి బాపట్ల జిల్లా అధ్యక్షులు జయరాజు మాదిగ, కుమార్ మాదిగ, అభిషేక్ మాదిగ, శాంత్వన సేవాసమితి జిల్లా అధ్యక్షులు జయకుమార్, ఉద్యోగ సంఘ నాయకులు జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా బక్రీద్ జరుపుకోవాలి

### పశువుల అక్రమ రవాణా కట్టడికి ప్రత్యేక చర్యలు - జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా సుహృద్భావ వాతావరణంలో బక్రీదు పండుగను జరుపుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ చెప్పారు. ఈనెల 17న బక్రీదు పండుగ దృష్ట్యా ముస్లీం, హిందూ మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో శనివారం ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. బక్రీదు నేపథ్యం, జంతువధ, జిల్లాలోని పరిస్థితులు, గతంలో జరిగిన సంఘటనలపై సమీక్షించి, ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణా, ఓవర్ లోడింగ్ కట్టడికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న 18 చెక్ పోస్టులలో రవాణా, పశుసంవర్ధక, పోలీసు, రెవెన్యూ శాఖల నుంచి ఒక ఉద్యోగి ఉండేలా ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. గతంలో ఘర్షణలకు దారితీసిన ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్)పై ఈసారి మరింత దృష్టి సారిస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాలతో పాటు మండలం మొత్తం పారిశుధ్య పరంగానూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఈ.ఓ.పి.ఆర్.డిని ఆదేశించామన్నారు. వెటర్నరీ డాక్టర్లు అందరూ ఆది, సోమవారాలలో కచ్చితంగా ఆయా మండల కేంద్రాలలో అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. మాంసాహారం తినడం, ఇతర ఏవైనా కారణాలతో డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా సబ్ సెంటర్లు, పి.హెచ్.సిలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద అక్రమంగా తరలిస్తున్న పశువులను గుర్తిస్తే బక్రీదు ముగిసే వరకు వాటిని సంరక్షించేలా తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వ అధికారులకు స్థానిక ప్రజలు, మత పెద్దలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో తొలుత మున్సిపాలిటీలలో శాశ్వత ప్రాతిపదికన కబేళాలు, చేపల మార్కెట్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపేలా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

### ప్రత్యేక కంట్రోల్ సెంటర్

బక్రీదు సందర్భంగా అక్రమంగా పశువుల రవాణా, జంతువధను గుర్తించినా, వైద్య, పోలీసు సహాయం అవసరమైనా, పారిశుధ్య పనులలో లోపాలు గుర్తించినా నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ప్రజలకు, మత పెద్దలకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇందుకోసం 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేకంగా కలెక్టరేట్లో 7093472086, 8096257844 నెంబర్లతో కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పశుసంవర్ధక, వైద్య శాఖల అధికారులు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని జాయింట్ కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి నాగేశ్వరరావు, డి.టి.పి. ఆర్.సుశీల, డి.పి.ఓ. ఉషా రాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.నారాయణ, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు బి.వి. సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, ఒంగోలు డి.ఎస్.పి. కిషోర్‌బాబు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, మర్కాపురం, కనిగిరి, దర్శి మున్సిపల్ అధికారులు, వైద్య శాఖ డి.పి.ఎం. ఇతర అధికారులు పాల్గొన్నారు.



5 లో...

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే ఉగ్ర

## వలేటివారిపాలెం నుంచి మాలకొండ వరకు కాలినడక



6 లో...

## బిల్డింగ్ పైనుంచి కిందపడి వ్యక్తి మృతి



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మృతుడు కనిగిరి మండలం కొత్తపల్లికి చెందిన కోవెలకుంట్ల అశోక్ (37)గా పోలీసులు గుర్తించారు. మృతుడు నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పై మద్యం సేవించేందుకు వెళ్లి మద్యం సేవించిన తర్వాత మద్యం మత్తులో బిల్డింగ్ పై నుండి ప్రమాదవశాత్తు క్రిందపడి మృతి చెందినట్లుగా పోలీసులు గుర్తించారు. మృతుడు నూతన నిర్మాణ భవనాలలో కార్పెంటర్‌గా పనిచేస్తాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## నేను బడికి పోతాపై సమీక్షా సమావేశం




మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపాడులోని ఎం.పీ.డీ.వో కార్యాలయ ఆవరణంలో నేను బడికి పోతా అనే కార్యక్రమంపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాలోపు పిల్లలను బడికి పంపించాలని సూచించారు. అదేవిధంగా బడి బైట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలకు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ-1 ఆంజనేయులు, ఎం.ఈ.ఓ-2 శ్రీనివాసరావు, ఎం.పీ.డీ.వో కార్యాలయ ఏవో సుబ్బారావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: సముద్ర తీరంలో స్నానం చేస్తూ గల్లంతయిన వ్యక్తిని గజగీతగాళ్లు కాపాడి వైద్యశాలకు పంపించడంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం గుంటూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పల్నాడు నాదెండ్ల మండలం తూబాడు గ్రామం కు చెందిన హమ్మద్ రఫి (57) మే 31వ తేదిన కుటుంబ సభ్యులతో కలిసి సూర్యలంక సముద్ర స్నానానికి వచ్చి స్నానమాచరిస్తున్న సమయంలో అలలు ఉదృతం గా వస్తుండటం తో ప్రమాదవసాత్తు నీటిలో మునిగిపోతుండగా ఈతగాళ్ళు సాయంతో కాపాడి బాపట్ల ఏరియా వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి కి తరలించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని పోలీసులకు తెలిపారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## జూన్ 21 వరకు రైల్వే గేట్ మూసివేత




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలోని పూల మార్కెట్ వద్ద గల రైల్వే గేట్ 15.06.2024 నుండి 21.05.2024 వరకు రైల్వే ట్రాక్ మరమ్మత్తుల నిమిత్తం రైల్వే గేట్ నుంచి రాకపో కలు నిలిపివేయడం జరుగుతుందన్నారు రైల్వే అధికా రులు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి స్టువర్టు పురం గేట్ నుంచి రాకపోకలు సాగించాలని సూచించారు.

# గ్రామంలో ఉచిత మంచినీటి సరఫరా



పామూరు, మేజర్‌న్యూస్: పదిమందికి తెలిసే విధంగా పాశ్చాచ్చ సాంప్రదాయాలతో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నేటి సమాజంలో ఒకరు ఇద్దరు ఇంట కాదు ఊరు మొత్తానికి మంచి చేయాలనే సంకల్పంతో తన జన్మదిన వేడుకలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని బొట్లగూడూరు పంచాయతీలోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు మాతృశ్రీ మెల్లమాంబ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గురజాల శ్రీనివాసులు జన్మదినాన్ని పురస్కరించుకొని తన జన్మదినం పదిమందికి గుర్తుంచుకునేలా ఓ మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టనున్నారు. తన గ్రామ ప్రజలు దాహార్తిని అధికమించి ప్రతి ఇంట ఆనందాలు వెల్లు విరిసేలా జన్మదినాన్ని పురస్కరించుకొని తన సొంత ఖర్చులతో గ్రామానికి పది కిలోమీటర్ల దూరం నుంచి ట్యాంకర్ల ద్వారా మినరల్ వాటర్ ని తీసుకువచ్చి గ్రామ ప్రజలకు దాహార్తిని ఎంత ఖర్చు అయిన వెనుకాడకుండా మంచినీరు సరఫరా చేయటానికి ముందుకు వచ్చారు. ఇలాంటి ద్రాతృత్వం కలిగిన గురజాల శ్రీనివాసులు, మహాలక్ష్మిలు జన్మదిన వేడుకలు నేడు గ్రామంలో అట్టహాసంగా నిర్వహించుకోనున్నారు.

## జాతీయ స్థాయి సిగ్మా ఫోటోగ్రఫీలో అద్దంకి యువకుడికి బంగారు పతకం




అద్దంకి, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి 90వ సిగ్మా ఫోటోగ్రఫీ ఆఫ్ వర్క్ షాప్ లో అద్దంకి పట్టణానికి చెందిన కొణతం గోవిం దరెడ్డికి బంగారు పతకం లభించింది. ఈనెల 6 నుంచి12వ తేదీ వరకు కులుమునాలిలో జరిగిన జాతీయ స్థాయి సిగ్మా ఫోటోగ్రఫీ ఆఫ్ వర్కషాప్ లో గోవిందరెడ్డి ప్రాతినిథ్యం వహించారు. ఫోటోగ్రఫీలో ప్రతిభ కనబరిచి బంగారు పతకానికి ఎంపికయ్యా డు.ఆమేరకు అకాడమీ చైర్మన్ శేఖర్ చేతుల మీదుగా బంగారు పతకం, ప్రశంసా పత్రం గోవిందరెడ్డి అందుకున్నారు. జాతీయ స్థాయిలో బంగారు పతకం అందుకున్న గోవిందరెడ్డిని అద్దంకి పట్టణ ఫోటోగ్రాఫర్లు, కుటుంబసభ్యులు, బంధువులు అభినందించారు.

## ప్రత్యేక పూజలో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలో శ్రీ పార్వతి అమ్మవారి తిరుణాల మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాములు కుటుంబానికి న్యాయం చేయాలి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చలివేంద్రం గ్రామానికి చెందిన దార్ల రాములు కురిచేడు రోడ్డు లోని ఒక ఇంట్లో గత మూడు రోజులు క్రితం మృతి చెందాడు. రాములు మృతిపై సంబంధిత శాఖ అధికారులు విచారణ జరపాలని రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. దీనిపై విచారణ జరిపి రాములు కుటుంబానికి న్యాయం చేయాలి దళిత సేన నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు వెంకటేశ్వర్లు కోరారు.



# 34 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం 16,347 పోస్టులనే మెగా డీఎస్సీ ద్వారా ప్రకటించడం అన్యాయమని, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 34వేల ప్రభుత్వ ఉపాధ్యాయుపోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో కామ్రేడ్ రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలను హైస్కూల్లో విలీనం చేసే జీవన్ నెంబర్ 117ను రద్దుచేసి ప్రాథమిక పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వాన్ని అధికారం లోకి తేవటం కోసం తీవ్రంగా కృషి చేసిన నిరుద్యో గులకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2లక్షల 50 వేల ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన పీజీ విద్యార్థులకు విద్యను దూరం చేసే జీవో నంబర్ 77ను రద్దు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు చదువును అందించిన ఎయిడెడ్ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, మరలా ఎయిడెడ్ వ్యవస్థను కొనసాగించాలని కోరారు. ఏపిపిఎస్సి నిర్వహించే గ్రూప్ 2 మెయిన్స్ ఎగ్జామ్‌కి అదనంగా రెండు నెలల సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘాల తోటి జిల్లా స్థాయిలో కలెక్టర్ గారు సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జే. వెంకటేష్, సిహెచ్ సిసింద్రీ బాబు, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు కె. సుధాకర్, సి. తురుమల రావు, పిడిఎస్‌యు మాజీ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక రంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- జులై 6, 7 తేదీల్లో నూజివీడులో జరిగే ఏఐటియుసి వర్క్‌షాపు జయప్రదం చేయండి
- మీడియా సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ రవీంద్రనాథ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష హోదాలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలోని కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కోరారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏఐటియుసి ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న రవీంద్రనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబించిన బిజెపి కి పోరాటాల ద్వారా తగిన గుణపాఠం నేర్పామన్నారు. పూర్తిస్థాయిలో అధికారాన్ని నిలువరించలేకపోయినా బిజెపి బలాన్ని తగ్గించామన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు, మూడు నల్ల వ్యవసాయ చట్టాలు పూర్తిస్థాయిలో ఉపసంహరించుకొనే వరకుకార్మిక, రైతాంగ ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. జగన్ రద్దు చేసిన భావన నిర్మాణ రంగ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. అలాగే భవన నిర్మాణంగా




సంక్షేమ బోర్డుకు విరాళంగా రూపాయలు ఇస్తానన్న పవన్ కళ్యాణ్ వెంటనే విరాళం ఇవ్వాలన్నారు. 42 రోజులు అంగన్వాడీల పోరాటం సందర్భంగా మంత్రి లోకేష్ ఇచ్చిన జీతాల పెంపు హామీని వెంటనే అమలు చేయాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలన్నారు.12 రోజుల మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె సందర్భంగా టిడిపి నేతలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. జులై 6,7 తేదీలలో ఏఐటియుసి రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌కు ఎంపిక చేయబడిన ప్రతినిధులు హాజరై వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని కోరారు. అలాగే 8వ తేదీన విజయవాడలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోకార్మిక, రైతాంగ ఉద్యమాలలో ముందు వరుసలో ఉండి పోరాటాలు చేస్తున్నామన్నారు. తమ పోరాటాల కారణంగానే గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడమే కాకుండా, పనులను వేగవంతంగా చేస్తున్నారని పేర్కొన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2019 నుండి పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల తొలగింపు చర్యలను మానుకోవాలని కోరారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. ఒంగోలులో ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎస్.కె రావూఫ్, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఈనామ్ భూములను రద్దుచేసి రైతులకు హక్కులు కల్పించాలి

**జనతాదళ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయి బాబు**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ఈనామ్ భూములను రద్దుచేసి రైతులకు హక్కులు కల్పించాలని జనతా దళ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు ఒక ప్రకటనలో కోరారు.శనివారం భట్టిప్రోలు లో విలేకరులతో మాట్లాడుతూ 271-ఏ సర్వేస్ నెంబర్ గల ఈనాం భూములు రద్దుచేసి రైతులు అమ్ముకునే విధంగా హక్కులు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.గత ప్రభుత్వం హయాంలో పేద రైతుల భూముల విషయంలో తీవ్రమైన అన్యాయం జరిగిందని అప్పటి దేవాదాయ శాఖ మంత్రి దేవాదాయ కమిషనర్ ఇతర అధికారులు ఈనాం భూముల విషయంలో పక్షపాత ధోరణి అవలంబించి పేద రైతుల జీవితాలతో చెలగాటమాడారని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితులలో జనసేన,టిడిపి,బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడినందున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి పురందరేశ్వరి కి ఆయన అభినందనలు తెలిపారు.ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేసి ఎందరో రైతుల జీవితాల్లో వెలుగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నింపారని ఈ సందర్భంగా ఆయన హర్షంవ్యక్తం చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేస్తానన్న సూపర్ సిక్స్ పథకాలతో పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 5 ముఖ్యమైన విషయాలపై సంతకాలు చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రానున్న ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని సాయిబాబు వ్యక్తం చేశారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విధంగానే 2 71-ఏ సర్వేస్ నెంబర్ గల ఈ నామ్ భూములను రద్దుచేసి రైతులు అమ్ముకునే విధంగా హక్కులు కల్పించి రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## కష్ట జీవుల కవి శ్రీరంగం శ్రీనివాసరావు

-డాక్టర్ పి సి సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సామ్యవాద సమాజ నిర్మాణానికి తన కలాన్ని, గళాన్ని అంకితం చేసిన గొప్ప కవి శ్రీశ్రీ. కష్టజీవుల పక్షాన నిలబడి, శ్రామిక జీవన సౌందర్యానికి పెద్ద పీట వేశారు. తెలుగు సాహిత్యంలో అభ్యుదయ, విప్లవ కవిత్వాలకు ఆయన అద్యుడు. తెలుగు సాహిత్యంలో ఎర్రజెండాని, ప్రపంచ సాహిత్యం లో తెలుగు జెండాని ఆయన ఎగురవేశారు. ప్రజల పక్షాన నిలబడ్డ ప్రజాకవిగా ఖ్యాతికెక్కారు. తెలుగు సాహిత్యంలో ఆయనది ప్రత్యేక మైన ముద్ర. ఆయన మార్గం అనితర సాధ్యం. శ్రీశ్రీ 41 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పై వచ్చిన నూతన పుస్తకాలను ఆవిష్కరించారు. ఎస్ ఎమ్ జి బాలికల ఉన్నత పాఠశాల లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, పాఠశాల హెచ్ ఎం టి. రమాదేవి, సంస్కృత ఉపాధ్యాయుడు బోడ పాటి కృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బసవయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం కొండుభొట్ల వారి పాలెం లో చవ్వాకుల బసవయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, జీవన్ , జీకే నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్, గ్రామ అధ్యక్షుడు కొండలు, కాటూరి రత్నం, నామన శ్యాం కుమార్,భూత్ ఇంచార్జ్ మార్పు ప్రతాప్, నక్క రోశయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐలవరంలో విద్యావారోత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బడికి పోదాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యా వారోత్సవాలు ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి దేవరాజ్ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుచున్నదన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాలిక ఉత్సవం విషయంపై భట్టిప్రోలు మండల స్థాయి కార్యాలయంలో మరియు స్థానిక పాఠశాల నందు వైభవంగా జరిగిందన్నారు.బాలిక విద్య వల్ల వచ్చే లాభాలు అలాగే ప్రపంచ స్థాయిలో ప్రస్తుత బాలికల విద్యా స్థితి లింగ వివక్షత వల్ల వచ్చే నష్టాలు బాలిక విద్య వల్ల వ్యక్తికి, తద్వారా దేశానికి వచ్చే లాభాలు అనేక ప్రతిభ స్త్రీమూర్తుల గాథలో వారి విజయానికి విజయాల దోహదం చేస్తున్నదన్నారు.ఆ అంశాలపై అంశాలపై సోదాహరణంగా వ్యక్తులు వివరించారు.ఈ బాలిక ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు అధ్యక్షత వహించగ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.చివరగా జాతీయ గీతాన్ని విద్యార్థులు ఆలపించారు.

## మహాకవి శ్రీశ్రీ 41వ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎక్కడో ఆకాశ మార్గాన విహరిస్తున్న తెలుగు కవితా రథాన్ని భూమార్గం పట్టించిన మహాకవి శ్రీశ్రీ అని జూన్ 15వ తేదీన బాపట్ల జమేదారు పేటలో సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన శ్రీశ్రీ 41 వ వర్ధంతి సభకు అధ్యక్షత వహించిన సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు కొనియాడారు.శ్రీ శ్రీ రచించిన మహాప్రస్థానం తెలుగు సాహితీ లోకాన ప్రకంపనలు పుట్టించిందన్నారు. నవ యువ కవులకు ప్రేరణ ప్రసాదించింది అన్నారు.సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ పెనునిద్దర వదిలించి పరిపూర్ణ బ్రతుకుని ఇచ్చే లక్షణం ఆధునిక కవితకు ఉండాలని శ్రీశ్రీ భాష్యం చెప్పారన్నారు . ఏ దేశ చరిత్ర చూసిన ఏముంది గర్వకారణం నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అంటూ వాస్తవ చరిత్రను శ్రీ శ్రీ వెలికి తీశారు అన్నారు.ప్రజా కవి ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీశ్రీ ఎప్పుడో రాసిన పాడవోయి భారతీయుడా అనే పాట నేటి సామాజిక స్థితిగతులకు కూడా అద్దం పడుతుందని తెలియజేశారు. శ్రీశ్రీ అభ్యుదయ విప్లవ గీతాలతో పాటు నందుని చరితము వినుమా వంటి భక్తి గీతాలను కూడా రచించారన్నారు. ఆదం షఫీ మాట్లాడుతూ శ్రీశ్రీ కల కానిది విలువైనది,ఎవరో వస్తారని ఏదో చేస్తారని, మనసున మనసై, నా హృదయంలో నిదురించే చెలి, ఎవరివో నీవెవరివో వంటి అద్భుత గీతాలు రచించారన్నారు .ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, మున్నం మస్తాన్ రెడ్డి, కీర్తి వెంకయ్య, కొమ్మూరి సీతా రామాంజనేయులు, తదితరులు శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## జిల్లా వైద్యాధికారి విజయమ్మ ఆకస్మిక తనిఖీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు ప్రాథమిక కేంద్రం నందు జిల్లా మెడికల్ ఆఫీసర్ విజయమ్మ ఆకస్మిక తనికి నిర్వహించి రికార్డులు పరిశీలించారు. వర్షాకాలం సీజన్ వారీగా వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అందించే వైద్యం గురించి సిబ్బందికి సలహాలు అందించారు. అలాగే చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, వైద్యం కోసం వచ్చిన వారికి తక్కువ సమయంలోనే వైద్య సేవలు అందే విధంగా చూడాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తేవాలి: ఎంఈఓ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోపాపురం నందు బాపట్ల మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.నిరంజన్ సందర్శించారు.మేము బడికి పోతాం అనే కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ నిరంజన్ సమక్షంలో ఐదుగురు ఒకటవ తరగతి విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్న అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.రిటైర్ ఉపాధ్యాయులు వెంకటరంగం తడవర్తి రాధా కృష్ణమూర్తి, పుష్పావతి జ్ఞాపకార్థం కుమారుడు టి. వెంకట రంగం రిటైర్డ్ టీచర్, కోడలు ఎ.సరోజ సెకండరీ గేడ్ ఉపాధ్యాయిని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెదుల్లపల్లి వారు పాఠశాలకు బీరువా ని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిరంజన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని, టీచర్లు విద్యార్థులకు సక్రమంగా బోధించాలని,చదువు విలువను తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలను పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బడుగు శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు అర్షతుల్లాబేగ్, వెంకట రంగం సి ఆర్ పి లు, మాణిక్యరావు, జాన్ వెస్లీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామునికి పట్టు వస్త్రాలు అందజేత



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల బెస్త పాలెం (29వ వార్డు) ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వం ఘన విజయం సాధించిన సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మను బెస్త పాలెం వాసులు శ్రీ కోదండ రామాలయంలో స్వామివారికి శనివారం పూజలు నిర్వహించి, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. యువత నరేంద్ర వర్మ కు నోట్ బుక్స్ అందజేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాప సోమయ్య, తోట నారాయణ, గొలపల శ్రీనివాసరావు, ఇనప గోళ్ళ కొండలరావు, కర్పూరపు మురళి, పులి వాసు( మాజీ కౌన్సిలర్) సాదు రవళి, గుడి కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 'వలస పక్షులకు అవకాశం ఇవ్వొద్దు-తెలుగుదేశం అధిష్టానానికి విజ్ఞప్తి'



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత మే నెలలో రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికలలో నాటి వైసీపీ గెలుపు కోసం విశేష కృషి చేసి,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు స్వార్థ ఆలోచనలతో,వారి అవినీతి,అరాచక,అక్రమాల నుండి రక్షణ పొందుటకు నేడు తెలుగుదేశం పార్టీలో చేరే కుటిల యత్నాలను నిరోధించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భట్టిప్రోలు మండలం లోని పలువురు స్థానిక ప్రజా ప్రతి నిధులు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకో వడానికి,అధికార తెలుగుదేశం పార్టీలో చేరాలన్న వారి ఆలోచనలకు పార్టీ అధిష్టానం ఆమోదించవద్దని సాయిబాబా విజ్ఞప్తి చేశారు.ఈమేరకు రాష్ట్ర పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు.2024లో తెలుగుదేశం విజయాన్ని కార్యకర్తలకు అంకితం ఇచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రకటించిన నేపథ్యంలో కార్యకర్తల మనోభావాలను గుర్తించాలని సాయిబాబా కోరారు. గత 5 సంవత్సరాలుగా ఆరాచక పాలనలో ఎన్నో ఇబ్బందులు, భౌతికదాడులు, దుర్భాషలకు, అక్రమ కేసులకు గురిచేసిన వారినే నేడు పార్టీలో చేర్చుకుంటే కార్యకర్తలకు ఎలాంటి సందేశం వెళుతుందో ఆలోచన చేయాలని,అవసరమైతే స్థానిక సంస్థల ఎన్నికల ముందు పార్టీ చేర్పులకు అవకాశమివ్వవచ్చని, ప్రస్తుతానికి ఇలాంటివారిని పార్టీలో చేర్చుకోవలసిన అవసరం ఏమున్నదని సాయిబాబా పేర్కొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో మోడీ,చంద్రబాబు,పవన్ ఫోటోలు ఉంచాలి: వేల్పూరి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అన్ని ప్రభుత్వ కార్యాయాలలో ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవ న్ కళ్యాణ్ చిత్ర పటాలను ఏర్పాటు చేయా లని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్రబాబు నాయుడు కు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. శనివారం భట్టిప్రోలు లోని విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభు త్వంలో అధికారులు ఇష్టారా జ్యంగా వ్యవ హరించారని, వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని శ్రీని వాసరావు కోరారు. వైసీపీ ప్రభు త్వానికి అంటకాగి, జగన్ రెడ్డి గీసిన గీతను దాటని అధికారులను రాష్ట్రం నుంచి బదిలీ చేయాలని ,అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు.

# ఈ విజయం కార్యకర్తల సమిష్టి కృషి ఫలితమే




## మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జవహర్ నగర్‌లో గల గౌరవ మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి స్వగృహం వద్ద మార్కాపురం పట్టణ మార్కాపురం మండల తర్లుపాడు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి విచ్చేసి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త తమ పరిధి మేరకు శక్తివంచన లేకుండా నా విజయానికి తోడ్పడ్డారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ ఘోర ఓటమిపాలైన ఇప్పటికి బుద్ధి రాలేదని తెలుగు దేశం పార్టీ శ్రేణులు దాడి చేస్తున్నారని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని తమ తమ దృష్టి అంతా అభివృద్ధిపైనే కేంద్రీకరించామని తెలుగుదేశం నాయకులకు ఎవరిపైన దాడులు చేసే ఉద్దేశం లేదని తమ నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉప ముఖ్య మంత్రిగా, బిజెపి తెలుగుదేశం నాయకులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారని అందరి దృష్టి రాష్ట్ర పునర్నిర్మాణం పైనే దృష్టి సారించారని ఇక మార్కాపురం నియోజకవర్గంలో ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని కార్యకర్తలతో అన్నారు.

ఈ సమావేశంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, మార్కాపురం మండల తెలుగుదేశం నాయకులు, తర్లపాడు మండలాల తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# నీట్ పరీక్షలు అక్రమాలను పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి జేఏసి రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్:స్థానిక ఒంగోలులో విద్యార్థి జేఏసీ కార్యాలయంలో సమావేశం దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష 23 లక్షల మంది పైగా పరీక్ష రాస్తే గుజరాత్ సంబంధించిన వ్యక్తులు నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ జరిగిందని పరీక్ష ముందు తెలిపిన కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం పేద విద్యార్థులు అన్యాయానికి గురి చేశారని మెడికల్‌లో యంబిబియస్ పరీక్షలో దేశంలో చాలామంది విద్యార్థులు లాంగ్ టర్మ్ కోచింగ్ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి తీసుకుంటే 2016 నుంచి 20204 దాకా పరీక్షల్లో ఎప్పుడూ రాని ర్యాంకులు 180 మార్కులకి జరిగే పరీక్ష ర్యాంకులు వారీగా 720 మార్కులకి జరుగుతుంది కానీ 67 మంది విద్యార్థులకు 720, 719, 718, 716 ఇప్పటివరకు ఎప్పుడు కూడా ఇంత ర్యాంకులు రాలేదు నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిందని ఆరోపణలు చేసిన సుప్రీంకోర్టు తర్వాత ఇస్తానన్నా కూడా కావాలని చెప్పి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కొంతమంది జోక్యం చేసుకొని ఈ నెల 4వ తేదీనే నీట్ పరీక్షలు విడుదల చేయటం కుట్ర దాగి ఉందని వెంటనే చర్యలు తీసుకొని దేశంలో ఉన్న పేద విద్యార్థులందరికీ న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో నీటిలో జరిగిన అన్యాయంపై పోరాటానికి విద్యార్థి చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన సిద్ధం అవుతుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఎంపీలు 25 మంది ఎన్నిటి పరీక్ష మీద వెంటనే చర్యలు తీసుకొని పార్లమెంట్లో మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిడతల కరుణాకర్, నగర అధ్యక్షులు నరసాపురం శ్రీకృష్ణ, సురేంద్ర, సూర్య ప్రకాష్, సాయి లోకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గూడ్స్ కింద పడి వ్యక్తికి స్వల్ప గాయాలు

## ప్రభుత్వాసుపత్రికి తరలింపు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట రైల్వే స్టేషన్‌కి అతి సమీపంలో గూడ్స్ వెళ్తుండగా కింద పడి వ్యక్తి గాయాల పాలయ్యాడు.

గాయపడిన వ్యక్తిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గిద్దలూరు ఆర్పీఎఫ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

# ఎమ్మెల్యే కందులకి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్



పొదిలి మేజర్‌న్యూస్: మార్కాపురం తెలుగుదేశం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శనివారం పూల బొకే శాలువా తో ఆయన నివాసంలో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి. శాసనసభ్యులు నారాయణరెడ్డి మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుంటున్నారని వెంటనే సమస్య పరిష్కరిస్తున్నారని ఇలాగే ప్రజలకు సేవలు అందించాలని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, నగర పంచాయతీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, నగరపంచాయతీ ఏఈ భూపాల్ రెడ్డి తదితరులు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాండ్ లూమ్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు ఆసక్తిగల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బి.ఉదయ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 23 సంవత్సరాల వయస్సు కలిగి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఇంటర్ ఎం.పి.పి., పదోతరగతితో పాటు ఐ.టి.ఐ. రెండేళ్లపాటు ఉత్తీర్ణులైన విద్యార్థులకు నేరుగా డిప్లొమా ద్వితీయ సంవత్సరం ప్రవేశం ఉంటుందన్నారు. ప్రథమ సంవత్సరంలో నెలకు రూ.1000లు, ద్వితీయ సంవత్సరం రూ.1100, తృతీయ సంవత్సరం రూ.1200 ల చొప్పున ఉపకార వేతనం ఉంటుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9848483727 నెంబరులో సంప్రదించాలని కోరారు.



# ఎమ్మెల్యే కందులను కలిసిన ప్రీతం

పొదిలి మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని శనివారం ఆయన నివాసంలో మర్యాదగాపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు స్వర్ణ ప్రీతంకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు.


# గ్రామ పంచాయితీ కార్యాలయము - బేస్తవారిపేట

ఆర్.ఓ.సి.నెం. 25/2024 **టెండరు నోటీసు** తేది : 15-06-2024

ప్రకాశం జిల్లా, బేస్తవారిపేట మండలం, బేస్తవారిపేట గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెలిపిన ప్రజారోగ్య సామానులు మరియు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు, కొబ్బరి నూనె, సబ్బులు, రక్షిత మంచినీటి సరఫరా పథకం విడి సామానులు 2024-2025 సంవత్సరమునకు సరఫరా చేయుటకు మరియు 01-07-2024 నుండి 30-06-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు ఈ దిగువ తెలిపిన పోస్టులలో టెండరు పద్ధతిపై పని చేయుటకు సీల్డు వేసిన టెండర్లను తేది : 21-06-2024న ఉదయము 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు బేస్తవారిపేట గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద ఈ దిగువ సంతకం దారునిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా టెండర్లలో పాల్గొన వచ్చును. సకాలములో రాని టెండర్లను మరియు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదు జతపరచని టెండర్లను తిరస్కరించబడును. టెండర్లను వాయిదా వేయుటకు గాని రద్దు పరుచుటకు గాని పంచాయితీ కార్యదర్శి గార్కి అధికారము కలదు. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. నెం. | టెండరు వివరములు | కాలము | కావలసిన సంఖ్య | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | 2024-2025వ సం॥నకు ప్రజారోగ్య సామానులు సరఫరాచేయుట | 2024-2025 సం॥ | | రూ. 2,000.00 |
| 2. | 2024-2025 సం॥నకు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు కొబ్బరినూనె, సబ్బులు సరఫరాచేయుట. | 2024-2025 సం॥ | | రూ. 2,000.00 |
| 3. | 2024-2025 సం॥నకు రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ కొరకు విడి సామానులు సరఫరా చేయుట. | 2024-2025 సం॥ | | రూ. 2,000.00 |
| 4. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు 24 మంది పారిశుద్ధ్య పనివారలను (స్వీపర్లు) సరఫరాచేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 24 మంది | రూ.200/- ఒక్కరికి |
| 5. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు శానిటరీ మేస్త్రీని సరఫరా చేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 1 రు | రూ.200/- ఒక్కరికి |
| 6. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు ట్రాక్టరు డ్రైవర్లు-2 మరియు చెత్త ఆటో డ్రైవర్ - 01 (లైసెన్సు ఉన్న వారు మాత్రమే) | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 3 రు | రూ.200/- ఒక్కరికి |
| 7. | టెండరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు టర్న్‌కాక్‌లుగా పని చేయుటకు గాను -07గురుని సరఫరా చేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 7 రు | రూ.200/- ఒక్కరికి |
| 8. | టెండరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు టర్న్‌కాక్(కం) ఫిట్టర్‌గా పని చేయుటకు గాను -01సరఫరా చేయుట. | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 1 రు | రూ.200/- ఒక్కరికి |
| 9. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు ఎలక్ట్రీషియన్లు -02 సరఫరా చేయుట | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | ఇద్దరు | రూ.200/- ఒక్కరికి |
| 10. | టెండరు పద్ధతిపై పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (టెక్నికల్ క్వాలిపై గలవారిని) సరఫరా చేయుట - 01 | 01-07-2024 నుండి 30-06-2025 వరకు | 1రు | రూ.200/- ఒక్కరికి |

గమనిక : 1) గ్రామ పంచాయితీలో సాధారణ నిధులు పుష్కలముగా ఉన్నప్పుడు మాత్రమే బిల్లులు చెల్లించబడును.
2) టెండరు దారుని సేవలు సంతృప్తికరముగా లేనియెడల వారి టెండరును రద్దు చేయబడును.

సం// జి. నరేంద్ర
పంచాయితీ కార్యదర్శి Gr-II, , గ్రామ పంచాయితీ - బేస్తవారిపేట

# పోలీస్ అధికారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ







బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు సమర్ధవంతంగా విధులు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన 66 మంది పోలీసులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసిన ఎస్పీ.సమిష్టి కృషి వల్లనే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించగలిగామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జూన్ 14 న శుక్రవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులు అత్యంత సమర్ధవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. జిల్లాలోని పోలీస్ అదికారులు ఎన్నికలలో ఏవిధంగా విధులు నిర్వహించారు, వారికి ఎదురైనా సమస్యలు, వాటిని అదిగమించిన తీరు, వారి అనుభవాలను తోటి పోలీస్ అధికారులతో పంచుకున్నారు. ఎస్పీ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు తగిన సూచనలు, ఆదేశాల జారీచేయడం వలనే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించగలిగామని పోలీస్ అదికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళికి అనుగుణంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించారన్నారు. జిల్లా పోలీస్ శాఖ మొత్తం సమిష్టిగా, నిబద్ధతతో విధులు నిర్వహించడం వల్లనే నామినేషన్స్ సమయంలో, ఎన్నికల వేళా, ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించ గలిగామన్నారు. పోలింగ్ రోజు కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. ముందుస్తుగా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నప్పటికీ అక్కడక్కడా చెదురుమొదురు ఘటనలు చోటుచేసుకున్నాయని, అయినప్పటికీ పోలీస్ అదికారులు వేగంగా స్పందించి శాంతిభద్రతలను పరిరక్షించారన్నారు. పోలీస్ అధికారులను అప్రమత్తం చేసి శాంతిభద్రతలను పరిరక్షించేందుకు సమర్ద్ మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడిందన్నారు. దీనివలన ఎక్కడైనా ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే మొబైల్ పార్టీ లు, స్ట్రైకింగ్ ఫోర్స్ లను అప్రమత్తం చేసి ఘటనా స్థలానికి చేరుకునే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించ గలిగమన్నారు. ఎలక్షన్ ప్రక్రియ ఆద్యంతం అంకితభావంతో, కటోర శ్రమతో విధులు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలియజేశారు.అడిషనల్ ఎస్పీ టీ.పీ.విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, చీరాల డిఎస్పి ఎస్.ప్రసాద్, బాపట్ల డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఏ.ఆర్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్, 14 మంది సీఐలు ఇద్దరు అర్.ఐ లు, 9 మంది ఎస్సైలు, 35 మంది పోలీస్ సిబ్బందికి మొత్తం 66 మందికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ఎస్పీ అందించారు.ఈ సమావేశంలో జిల్లాలోని ఏస్.ఐ లు ఆపై స్థాయి అధికారులు, ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన ఆడిటర్స్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి శుభాకాంక్షలు తెలియచేసిన ప్రముఖ ఆడిటర్స్ అంగలకుదురు నాగరాజు, మించాల రవి తేజ, టీడీపీ కార్యకర్త మల్లంపాటి గోపి కుమార్.

## హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ స్పాట్ అడ్మిషన్



బాపట్ల, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా వెంకటగిరి శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలలో మూడేళ్ల డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు ఈ నెల 20న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా చేనేత,జౌళిశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీలో మూడేళ్ల పాటు శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ జౌళిశాఖ సర్టిఫికెట్లు జారీ చేస్తారు. 10వ తరగతి పాసైన అభ్యర్థుల మార్కుల మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు, ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు చేనేత, జౌళి శాఖకు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు మెండుగా లభిస్తాయి. ఈ కోర్సులో చేరిన విద్యార్థులకు ఉపకారం వేతనం ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలకు www.iihtvgr.com సందర్శించాలన్నారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు అన్ని సర్టిఫికెట్లతో ఈ నెల 20న నేరుగా వెంకటగిరిలోని కళాశాలకు హాజరుకావాలని బాపట్ల జిల్లా చేనేత, జౌళీశాఖ అధికారి సూచించారు.

# జంతు సంరక్షణ చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో జంతు సంరక్షణ చట్టాలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జూన్ 17న బక్రీద్ పండగ సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జంతువులను చట్టవిరుద్ధంగా వధించడాన్ని అరికట్టడానికి, జంతు సంరక్షణ చట్టాలను సమర్ధవంతంగా అమలు చెయ్యాలని, నిబంధనలను ఉల్లంఘించి జంతువుల అక్రమ రవాణా, వధ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన, సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరిం చారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా లో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట ముందస్తు భద్రత చర్యలు తీసుకుంటున్నామని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే అప్రమత్తమై సమీప పోలీస్ స్టేషన్ కు, (లేదా) డయల్ 100/112 లకు కాల్ చేసి సమాచారాన్ని అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ జిల్లా ప్రజలకు తెలిపారు.

# నేడు మంత్రి డాక్టర్ స్వామి స్వగ్రామానికి రాక

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి తొలిసారిగా ఆదివారం తన స్వగ్రామమైన మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామానికి రానున్నారు. కొండేపి నియోజకవర్గంలో మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కొండేపి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా తన సొంత గ్రామమైన తూర్పు నాయుడుపాలెం గ్రామానికి సాయంత్రం 6:30 గంటలరానున్నారు. మంత్రి డాక్టర్ స్వామి మధ్యాహ్నం అమరావతి నుండి బయలుదేరి సాయంత్రం ఐదు గంటలకు మండలంలోని వల్లూరమ్మ గుడికి చేరుకొని వల్లూరు మా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వల్లూరమ్మ గుడి ప్రాంతంలో మంత్రి డాక్టర్ స్వామికి ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు చేస్తున్నారు. మంత్రి డాక్టర్ స్వామి వల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అనంతరం బయలుదేరి సూరారెడ్డి పాలెం లోని జాతీయ రహదారి వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకునే అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తారు. అక్కడి నుండి బయలుదేరి 6 గంటలకు తూర్పు నాయుడుపాలెంలోని జాతీయ రహదారి వద్దకు చేరుకుంటారు. జాతీయ రహదారి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి, దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుండి బయలుదేరి తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని దామచర్ల పొగాకు కంపెనీ వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొంటారు. సన్మాన కార్యక్రమం అనంతరం రాత్రికి తన స్వగృహం చేరుకుంటారు. మంత్రి డాక్టర్ స్వామి తూర్పు నాయుడుపాలెం గ్రామం వస్తున్నా సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని మంత్రి డాక్టర్ స్వామికి ఘన స్వాగతం పలికెందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నారు.

## టీడీపీ బృందం పాదయాత్ర



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు శాసనసభ్యులుగా ముత్తుముల అశోక్ రెడ్డి ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రాచర్ల మండలం, నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. మొదటగా పట్టణంలోని శ్రీ వినాయక స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాచర్ల గేట్ సెంటర్‌లోని శ్రీ పంచముఖి అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో టెంకాయలు కొట్టి తమ పాదయాత్రను ప్రారంభించారు. అంబవరం, వెల్లుపల్లె, జయరాంపురం గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగించి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కును చెల్లించుకున్నారు. నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయానికి చేరుకున్న వారికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణని కలిసిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.
- మేజర్‌న్యూస్, గిద్దలూరు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం స్కూల్ కిట్స్‌ను కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొంతసేపు విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, యునిఫాం, టై, బెల్ట్ వంటివితోపాటు మంచి రుచికరమైన మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు సుబ్బారావు, నారాయణరెడ్డి, రామిరెడ్డి, సంజీవి, ప్రసాదరావు,కొండారెడ్డి, ప్రధానోపాద్యాయులు తిరు పతిరెడ్డి, మాజీ ఎంపిపి నంబుల వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు ఐ.వి.నారాయణ, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఎస్.టి.యు నాయకులు తుమ్మా వెంకటేశ్వర్లు, పల్లా కోటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు కందులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

పొదిలి, మేజర్ న్యూస్ : మార్కాపురం తెలుగుదేశం శాసనసభ్యులుగా ఎన్నికైన కందుల నారాయణరెడ్డిని శనివారం మార్కాపురంలోని అయన పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర మాజీ ఫుడ్ కమిషన్ మెంబర్ మరియు మాజీ సర్పంచ్స్వర్ణ గీత త్వరలో శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయ బోతున్న కందుల నారాయణరెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు స్వర్ణ గీతమార్కాపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి పలు విషయాలుపై చర్చించారు రాష్ట్ర మాజీ ఫుడ్ కమిషన్ మెంబర్ మరియు మాజీ సర్పంచ్ స్వర్ణ గీత ఈ కార్యక్రమంలో శీను తదితరులు పాల్గొన్నారు.



**చిత్రపటాన్ని బహుమతిగా...**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శనివారం ఆయన చిత్రపటాన్ని ప్రత్యేకంగా చిత్రీకరించిన చిత్రకారుడు పచ్చవ సుబ్బారావు కందులు నారాయణరెడ్డికి ఆయన పార్టీ కార్యాలయంలో చిత్రపటాన్ని బహుమతిగా అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామాపురం ఓబయ్య, మైనార్టీ నాయకులు ముల్లా బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.





మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం శాసనసభ్యులు అత్యధిక మెజారిటీతో ఎన్నికైన కందుల నారాయణరెడ్డిని మీగడ ఈశ్వర రెడ్డి శనివారం మర్యాదగాపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు .

## శాసనసభ్యులు కందులను మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్

కొనకనమిట్ల మేజర్ న్యూస్: మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు కొనకనమిట్ల తహసిల్దార్ షేక్.సాజిదా కందుల నారాయణరెడ్డిని కలిసి పూలబుకేతో ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.





## ఎస్సై తిరుపతిరావుకు అవార్డు ప్రశంసాపత్రం

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలో ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా శాంతి భద్రతలకు అవాంతరం కలగకుండా ఎన్నికలు నిర్వహించిన జే పంగులూరు ఎస్సై కేకే తిరుపతిరావు ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జే.పంగులూరు మండలంలో ఎక్కడ కూడా ఎటువంటి అల్లరులు గాని గొడవలు గాని లేకుండా ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించినందుకు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ,ఐపిఎస్ ఎస్సై కేకే తిరుపతిరావు కు అవార్డు , ప్రశంసాపత్రం అందజేశారు. సమస్యాత్మక గ్రామాలలో సైతం ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు నిర్వహించడం పట్ల ఎస్సై తిరుపతి రావు ను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కూడా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచి, చాలా సంక్లిష్టమైన కేసులను కూడా త్వరితంగా చేదించి ఉన్నతాధికారుల నుండి ఎస్సై కేకే తిరుపతిరావు పలు అవార్డులు, ప్రశంసలు అందుకున్నారు. ఎస్సై తిరుపతిరావుకు అవార్డు రావడం పట్ల మండల నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## నేను బడికి వస్తా కార్యక్రమంలో బాలికలచే ప్రతిజ్ఞ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నేను బడికి వస్తా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు బాలికలచే కందుకూరు డిప్యూటీ డిఇఓ ఎంవివి ప్రసాద్ రావు, డిప్యూటీ తహసీల్దార్ వీరయ్య, మండల విద్యాశాఖాధికారి రమణయ్య, ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, శ్రీనివాసరావు శనివారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలు ఎదుర్కొంటున్న పోషకాహార లోపం, బాల్యవివాహాలు, సామాజిక అసమానతలు వంటివి బాలికలు తెలుసుకోవాలని, బాలికలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, చట్టపరమైన హక్కులు తెలుసుకోవాలని, ఉపాధ్యాయుల ద్వారా మెరుగైన శిక్షణ పొందాలని, బాలికలు, బాలురతోపాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని అన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో టీములుగా ఏర్పడి బడికి రాని పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమాలు చేయాలని సూచించారు.





## ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్యలకు ఆత్మీయ సత్కారం

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికైన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యలను యాదవ సోదరుల ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం కందుకూరులో ఘనంగా సన్మానించారు. కనిగిరి రోడ్డులో గల ఎం.ఎం.కొండయ్య ఇంటి వద్ద కార్యక్రమం నిర్వహించగా, కందుకూరు, కొండేపి, చీరాల నియోజక వర్గాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, ఉద్యోగులు, ప్రముఖులు ఇద్దరు నేతలను కలిసి శాలువాలు, బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

**దుర్మార్గుడిని నమ్మి మోసపోయాం- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక దుర్మార్గుడిని నమ్మి ఒక్క ఛాన్స్ ఇస్తే, రాష్ట్రం ఏ విధంగా నష్టపోయిందో ప్రజలు గుర్తించి మహా కూటమికి ఘనవిజయం సాధించి పెట్టారని అన్నారు. చంద్రబాబు నాయుడు గారు బీసీలకు, అందులో ముఖ్యంగా యాదవ సామాజిక వర్గానికి మంచి గుర్తింపు ఇస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తాను ఘనవిజయం సాధించడానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మాలకొండయ్య గారు చీరాలలో టీడీపీ శ్రేణులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి, ఊహించని మెజారిటీతో విజయం సాధించారని చెబుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు ప్రాంత వాసులకు తామిద్దరం ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని నాగేశ్వరావు చెప్పారు.

**అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతాం- ఎమ్మెల్యే కొండయ్య**

చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ కందుకూరు ప్రాంతం నుంచి అనేకమంది ఎన్నికల సమయంలో చీరాలకు వచ్చి తన గెలుపు కోసం కష్టపడ్డారని అన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు, తన లాంటి వాళ్లపై చంద్రబాబు ఎంతో నమ్మకం ఉంచి ఈరోజు శాసనసభకు పంపిస్తున్నారని, దాన్ని నిలబెట్టుకునేలా తాము పనిచేసి ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఇద్దరు తనకు మంచి మిత్రులని, రెండు నియోజకవర్గాల్లో మంచి పేరు తెచ్చుకునేలా అభివృద్ధిని పరుగులు పెట్టించగల సత్తా ఉందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎం.ఎం.కొండయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. అప్పనబోయిన నరసింహం, వై. లక్ష్మీనారాయణ పీలా శ్రీనివాసరావు, కుర్రా సూర్యనారాయణ, రామకృష్ణ, గెట్టిబోయిన మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండలపార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీ నరసింహం, వేముల గోపాల్ రావు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిటికటి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేడు నవోదయ, సైనిక్ స్కూల్ టాలెంట్ టెస్ట్

కనిగిరి, మేజర్‌న్యూస్: కెటిసి ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కెటిసి స్టడీ సర్కిల్ కనిగిరిలో 5వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నవోదయ, సైనిక్ స్కూల్ మోడల్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు కేటిసి చైర్మన్ కెటిసి పాపారాయుడు తెలిపారు. ఈ మోడల్ టాలెంట్ టెస్ట్‌లో 1, 2, 3వ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పూర్తి ఉచితంగా నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కెటిసిని స్థాపించి 10 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా తల్లి దండ్రులు లేని ప్రతిభా వంతులైన 10 మంది పేద విద్యార్థులకు పూర్తి ఉచితంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. 5వ తరగతి చదువుతున్న ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# పాదయాత్రలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## వలేటివారిపాలెం నుంచి మాలకొండ వరకు కాలినడక

## ఊరూరా ప్రజల హారతులు, ఘన స్వాగతాలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘన విజయం సందర్భంగా ఆయన సతీమణి ఇంటూరి సౌజన్యచేపట్టిన పాదయాత్ర మాలకొండకు చేరుకుంది. బడేవారిపాలెం నుంచి మాలకొండ వరకు జరిగిన పాదయాత్ర, ఆధ్యాత్మిక వాతావరణంలో సందడిగా సాగింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఆయన కుటుంబ సభ్యులు ముందు నడుస్తుండగా వందల మంది పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఎంతో హుషారుగా మేము సైతం అంటూ అడుగులు కలిపారు. నిన్న సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన పాదయాత్ర అర్ధరాత్రి మాలకొండకు చేరుకుని ముగిసింది. రాత్రి వలేటివారిపాలెం సమీపంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద వీరందరికీ భోజనవసతి ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు గారు కూడా పాదయాత్రలో పాల్గొని





మాలకొండ వరకు నడిచారు. మధ్యలో చుండి, అయ్యవారిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యేకు ప్రజలు హారతులు పట్టారు. అరగంటసేపు బాణసంచా మోతలతో చుండి గ్రామం వెలుగుల్లో మెరిసింది. జై తెలుగుదేశం, జై ఇంటూరి నాగేశ్వరరావు నినాదాలు నాన్ స్టాప్ గా హెూరెత్తాయి.

**ఎమ్మెల్యే ఇంటూరి అభినందనలు...**

తనకు ఇంత గొప్ప విజయాన్ని అందించిన మీ అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా యువకులు, మహిళలు నా మీద నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు. మాలకొండ స్వామి ఆశీస్సులు అందించారు. మీరంతా జీవితాంతం గుర్తు పెట్టుకునేలా పరిపాలన కొనసాగిస్తాను అని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, అభివృద్ధి సంక్షేమం అందేలా కృషి చేస్తాను అన్నారు.

**ఎమ్మెల్యేగా తొలిసారి స్వామి వారిదర్శనం...**

మాలకొండలో శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించిన చేయించారు. అనంతరం గోశాలను సందర్శించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు పాల్గొని భక్తులకు భోజన ప్రసాదాన్ని వడ్డించారు. ఆలయ ఈవో కెబి శ్రీనివాస చౌదరితో ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్లు, ఇతర అంశాలపై మాట్లాడారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నిన్న పాదయాత్రలో పాల్గొన్న వారందరూ స్వామివారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాసిరకంగా నాడు -నేడు పనులు

## కూలిన వరండా స్లాబ్, తప్పిన పెను ప్రమాదం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులలో కొంత భాగం కూలిపోయి పెను ప్రమాదం తప్పింది. నిరంతరం విద్యార్థులు సంచరించే వరండాలోని కొంత భాగం స్లాబ్ కూలిపోయింది. మిగతా రెండు గదుల స్లాబ్ కూడా కూలుటకు



సిద్ధంగా ఉంది. విద్యార్థులు పాఠశాలలో లేని సమయంలో సాయంత్రం పూట ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది. గత ప్రభుత్వంలో నాడు-నేడు పనుల భాగంగా అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల నాశకంగా పనుల చేయడం వల్ల స్లాబు కూలిందని గ్రామ ప్రజలు చెప్తున్నారు. విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు సదరు రెండు తరగతి గదులలో మిగతా కూలుటకు సిద్ధంగా ఉన్న భాగమును తొలగించి ఆ రెండు తరగతి గదులను యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేయవలసిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనియెడల భవిష్యత్తులో విద్యార్థులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంటుంది అని తల్లిదండ్రులు ఆవేదన గురవుతున్నారు.

# యాదవ సంఘ నాయకుల సన్మానం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: చీరాల శాసన సభ్యుడు ఎంఎం కొండయ్యను మరియు కందుకూరు శాసన సభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావును యాదవ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. కందుకూరు ఆర్కే బిల్డింగ్‌లో శనివారం యాదవ సంఘ నాయకులు ఎంఎం కొండయ్యకు, ఇంటూరి నాగేశ్వరరావుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్యకు, ఇంటూరి నాగేశ్వరరావుకు యాదవ సంఘ నాయకులు పుష్ప గుచ్ఛాలు అందజేసి, గజ మాల వేసి, దుశ్శాలవా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వై లక్ష్మీనారాయణ, నూకసాని బాలాజి, డాక్టర్ కుర్రా సూర్యనారాయణ తదితర యాదవ సంఘ నాయకులున్నారు.

# దేశాభివృద్ధికి విద్య ఒక్కటే మార్గం



అద్దంకి, మేజర్ న్యూస్: దేశాభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని ఎంఈవో - 2 బి. సుధాకరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద 'నేను బడికి పోతా' కార్యక్రమంపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి కొరిశపాడు.సీడీపీవో డి. కృష్ణకుమారి పాల్గొని మాట్లాడారు. కౌమార వయసులో ఉన్న విద్యార్థినులు మంచి-చెడులను గ్రహించి నడుచుకోవాలన్నారు.ఎవరినీ గుడ్డిగా నమ్మరాదన్నారు. మండల విద్యాశాఖ అధికారి-2 సుధాకర్ రావు మాట్లాడుతూ బాలికా విద్యతో దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పూర్వకాలంతో పోలిస్తే ప్రస్తుతం ఎన్నో వసతులు పెరిగాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవటం ద్వారా మరింత పురోగతిని సాధించొచ్చన్నారు. బడి ఈడు కలిగిన విద్యార్థులను బడిలో చేర్పించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అనంతరం గడిచిన ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులకు ఉపాధ్యాయులు బండి శ్రీనివాసరావు సౌజన్యంతో ముక్కుపుడకలు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో డి.గంగాధర్, వసతిగృహం వార్డన్ వీరాస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను రూపుమాపుదాం



చీరాల, మేజర్ న్యూస్: మత్స్యకార వ్యవస్థలో ఉన్న దళారీలను రూపుమాపుధాం అని మాజి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. మండలంలోని వాడరేవు గ్రామంలో శనివారం మాజి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మత్స్యకారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మత్య కారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా తన ధృష్టికి వచ్చిన సమస్యను గురించి ఆమంచి మాట్లాడుతూ ఏళ్ళ తరబడి సముద్రంలో చేపల వేట సాగిస్తూ ఒడ్డుకు చేర్చిన మత్స్య సంపదను వాడరేవు చేపల మార్కెట్‌లోనే అమమ్మడం జరుగుతుందని, కేవలం వాడరేవుకు చెందిన మత్స్యకారులే కాకుండా పక్కన ఉన్న అడివిపల్లిపాలెం, ధానవాయిపేట, కృష్ణనగరం, చిన్న బరపకు చెందిన మత్స్యకారులు కూడా అమ్మడం జరుగుతుందని అన్నారు. మత్స్యకారుల అవసరా లను ఆసరాగా చేసుకుని కొంత మంది దళారులు మత్స్యకారులు కష్టించి సేకరించిన మత్స్య సంపదను తక్కువ ధరలకు కొనుగోలు చేసి, కొన్న మత్స్య సంపదకు పది రోజుల వరకు కూడా డబ్బులివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తన ధృష్టికి వచ్చినట్లు తెలిపారు. మత్స్యకారులు తాము సంపాదించుకున్న సంపదను బహిరంగ మార్కెట్‌లో అమ్ముకోవడం వలన మంచి లాభాలు ఉంటాయని, అందుకు తన వంతు పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తానని ఆమంచి అన్నారు. ఈ సమావేశంలో ఓసిపిల్లి బాబీలు, రాకాతి శివ, యజ్జల బాబ్జి, ధోని కనకారావు, కొడ రవి, పిక్కి దేవుడు, ఓసిపిల్లి యేసు, బొంది పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి రక్తదానం



అద్దంకి, మేజర్ న్యూస్ : కామెర్లు, రక్తహీనతతో బాధపడుతున్న పదో తరగతి విద్యార్థినికి శుక్రవారం రాత్రి రక్తదానం చేశారు. రక్తదాన ప్రోత్సాహకులు చుండూరి మురళీసుదాకరరావు అందించిన సమాచారం మేరకు రొంపిచర్ల మండలం అన్న వరప్పాడు. గ్రామానికి చెందిన ఎన్.కోటేశ్వరరావు కుమార్తె సన్నిధి పదోతరగతి చదువుతుంది. ఈమె కామెర్లు, రక్తహీనతతో బాధ పడుతూ రావినూతల ఆసు పత్రిలో చికిత్స పొందు తుంది. ఆమెకు బీ.పాజిటివ్ రక్తం అవసరమైంది. రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో రక్తదాన ప్రోత్సాహకులు చుండూరి మురళీసుధాకరరావు తానే స్వయంగా రక్తదానం చేశారు. ఇప్పటి వరకు తాను 20మందికి ప్రత్యక్షంగా రక్తదానం చేసినట్లు, పరోక్షంగా 423 మందికి రక్తదానం ప్రోత్సహించినట్లు వివరించారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ, అంకం నాగరాజు, కొండముది బాపూజీ తదితరులు ఉన్నారు.

# అధిక బరువు ఆరోగ్యానికి హానికరం



చీరాల, మేజర్ న్యూస్: అధిక బరువు కల్గి ఉండటం ఆరోగ్యానికి హానికరమని ప్రముఖ ప్లాస్టిక్ మరియు కాస్మోటిక్ సర్జన్ డాక్టర్ సునీత శంకర్ సూచించారు. స్థానిక శ్రీకామాక్షి కేర్ హాస్పటల్‌లో శనివారం నిర్వహించిన లైపో సెక్షన్ ఉచిత వైద్య శిభిరంలో ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పని ఒత్తిడిని తగ్గించుకోవాలని, అధిక బరువును తగ్గించుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. అనంతరం హాస్పటల్ అధినేత డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ అత్యాధునిక పద్దతితో ప్లాస్టిక్ సర్జరి, అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు 24గంటలు శ్రీకామాక్షి కేర్ హాస్పటల్‌లో అందజేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ వైద్య శిభిరంలో జనరల్ ఫిజీషియన్ మరియు షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ నవీన్‌కుమార్, జనరల్ మేనేజర్ తాడివలస సురేష్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెన్నేటి కృష్ణప్రసాద్ ఆత్మీయ సమావేశం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ పోలింగ్ బూత్ ఏజెంట్లుతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బాపట్లలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో శనివారం ఏడు నియోజకవర్గాల పోలింగ్ బూత్ ఏజెంట్లు ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెన్నేటలి కృష్ణప్రసాద్‌కి పోలింగ్ బూత్ ఏజెంట్లు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి బాపట్ల పార్లమెంట్ అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేస్తానని, కార్యకర్తలకు, నాయకులకు అండగా వారి సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఎన్నికల్లో పనిచేసి, తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు, పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాలగంగాధరరావు సేవా దృక్పథం



చీరాల, మేజర్ న్యూస్: వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు టి బాలగంగాధరరావు సేవా ధృక్పధం అనుసరణీయమని పలువురు కొనియాడారు. స్థానిక కోటయ్య అనాథ శరణాలయానికి శనివారం టి బాలగంగాధరరావు పుట్టిన రోజు సందర్భంగా నిత్యవసర వస్తువులను ఆశ్రమ నిర్వాహ కుడు శ్యామ్ సుందర్‌కు బహుకరించారు. ఈ సందర్భంగా వాకింగ్ సభ్యులు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా అనాథల కడుపునింపే శరణాలయానికి బియ్యంతో పాటు ఇతర నిత్యవసర వస్తువులను అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకర్‌రావు, పూర్ణచంద్రరావు, అమరా వీరాంజనేయులు, దేగల తిరుపతిరావు, షేక్ దరియా సాహేబ్, మధు, కాటమరాజు, జాలాది కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి 116 కొబ్బరికాయలతో మొక్కు చెల్లింపు

అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి అధికారం లోకి రావటం తోపాటు మంత్రిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో దక్షిణ పట్టణ తెదేపా నేతలు ప్రసన్నాంజనేయస్వామికి 116 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద మొక్కులు తీర్చుకున్న నేతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్న వారిలో 12వ వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు, తెదేపా నాయకులు దొప్పలపూడి దుర్గాప్రసాద్, బచ్చుల వాసు, కొటికలపూడి మౌలాలి, వలి, కొమరోలు హనుమ తదితరులు ఉన్నారు.

## బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్‌కు తెదేపా నేతల అభినందనలు

అద్దంకి, మేజర్ న్యూస్: బాపట్ల పార్లమెంటు సభ్యులుగా విజయం సాధించిన తెన్నేటి కృష్ణప్రసాద్ ను అద్దంకి పట్టణ,మండల తెదేపా నాయకులు బాపట్ల లోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు శనివారం కలిశారు. ఈ సందర్భంగా అద్దంకి



నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల తీరుతెన్నులను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల సమష్టి కృషి వల్లనే భారీమెజార్టీ సాధించినట్లు ఎంపీ వివరించారు. బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేసినట్లు వివరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించవలసిందిగా ఎంపీ కృష్ణ ప్రసాద్ ను నేతలు కోరారు. ఎంపీ ని కలిసిన వారిలో యర్రాకులు రామాంజనేయులు, దాసరి వెంకటసుబ్బారావు, ఈర్ల విరాంజనేయులు, కంచర్ల ఏడుకొండలు, గాలి స్వరాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో మాలకొండకు పాదయాత్ర

లింగసముద్రం, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఇంటూరి నాగేశ్వరరావు భారీ మెజార్టీతో విజయం సాధించడంతో లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు ఈరోజు మాలకొండకు పాదయాత్ర చేపట్టారు. శనివారం ఉదయం 7 గంటల నుండి గ్రామంలో రాములవారి దేవాలయంలోనూ, నాగార్పమ్మ గుడిలోనూ ప్రత్యేక పూజలు చేసి పాదయాత్ర



ప్రారంభించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఉట్లపల్లి పెద్ద మాధవరావు, పార్టీ నాయకులు రాజారపు మాలకొండయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు పాదయాత్ర చేస్తూ అయ్యావారిపల్లి మీదుగా మాలకొండకు చేరుకున్నారు. మాలకొండలో 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకొని మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకుంటారు. 20 సంవత్సరాల తర్వాత కందుకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శాసనసభ్యులుగా గెలుపొందడం పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని మాలకొండయ్య అన్నారు. శాసనసభ్యులు సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు ఉంటే తెలపండి: ఎమ్మెల్యే ఇంటూరి

**- విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ - తొలిసారిగా ప్రభుత్వ కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి**





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యేగా గెలుపొందాక మొదటిసారిగా ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ఒక్కొక్క కిట్ లో బ్యాగ్ తో పాటు, టెక్ట్స్ పుస్తకాలు, 13 నోట్ పుస్తకాలు, షూ మరియు సాక్స్, యూనిఫారం మరియు బెల్ట్, ఒక డిక్షనరీ అందజేశారు. కందుకూరులోని బాలుర, బాలికల హైస్కూల్స్, మాచవరం హైస్కూల్, పలుకూరు హైస్కూల్ లోని మొత్తం 2075 మంది విద్యార్థులకు కిట్స్, బాలికలకు ఆర్టీసి బస్ పాస్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే నా దృష్టికి తీసుకురండి. మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి వెంటనే పరిష్కరిస్తాను. పాఠాలు బోధించే విషయంలో ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపి, పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లుగా ముఖ్యమంత్రి కాగానే 16 వేల పైబడి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగాడిఎస్సి పై తొలి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నారు అని తెలిపారు. గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా



అత్యద్భుతంగా పనిచేసి రాష్ట్రానికి గుర్తింపు తెచ్చిన నారా లోకేష్ ఈ దఫా విద్యాశాఖ మంత్రి అయ్యారు. కచ్చితంగా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి మంచి కార్యక్రమాలు అమలు చేస్తారు. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. పక్కనే ఉన్న బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన జ్ఞాపకాలు నాకింకా గుర్తున్నాయి. బాల బాలికలు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ను ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యా యురాలు కె.ద్వారకారాణి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ ప్రసాదరావు, ఎంఈఓ సుబ్బారెడ్డి, హెచ్ఎంలు నరసింహమూర్తి, మాల్యాద్రి, షౌకత్ ఆలీ, కమల్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శింగరకొండకు తెదేపా కార్యకర్తల పాదయాత్ర



అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల భారీ విజయంతో అధికారం చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని తిమ్మాయపాలెంకు చెందిన తెదేపా, జనసేన కార్యకర్తలు శనివారం ఉదయం శింగరకొండకు పాదయాత్ర నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహం,స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద కొబ్బరి కాయలు కొట్టిన అనంతరం ప్రారంభమైన పాదయాత్ర లో ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో కలిపి సుమారు 150 మంది వరకు శింగరకొండకు వెళ్లారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర మధ్యాహ్నం 12 గంటలకు ఆలయానికి చేరుకున్నారు. కూటమికి 164 సీట్లు రాగా 164 కొబ్బరికాయలు ధ్వజస్తంభం వద్ద కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి పొంగళ్లు సమర్పించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని స్కూల్,కాలేజి బస్సులను సీజ్ చేస్తాం

**- ఎంవిఐ ఎండి రఫీ**




కందుకూరు, మేజర్‌న్యూస్: స్కూల్, కాలేజిల యాజమాన్యం తమ స్కూల్, కాలేజి బస్సులకు ఫిట్నెస్ లు తప్పని సరిగా చేయించుకోవాలని కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె. యండి . రఫీ సూచించారు. కందుకూరు ఎం.వి. ఐ ఆఫీస్ పరిధిలో ఇప్పటి వరకు 50 వాహనములు ఫిట్నెస్ జారీచేయుట జరిగినది. కళాశాలలు పునః ప్రారంభించిన సందర్భముగా నెల్లూరు జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనరు ఆదేశాల మేరకు ఫిట్నెస్ లేని విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులపై స్పెషల్ డ్రైవ్ ని నిర్వహిచుట జరుగునని, ఇదేవిధముగా ప్రతిరోజు తనిఖీలు చేయడం జరుగుతుందని ఈ తనిఖీలలో ఫిట్నెస్ లేకున్నా , టాక్స్ , పర్మిట్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించినా, అతి వేగంగా స్కూల్ వాహనములు నడిపినా అటువంటి బస్సులను సీజ్ చేయడం జరుగునని తెలియజేసారు. అదేవిధముగా విద్యాసంస్థలకు సంబందించిన బస్సులు నడుపు డ్రైవర్లు 60 సంవత్సరముల లోపువారై మాత్రమే ఉండవలెను. 60 సంవత్సరములు దాటినా డ్రైవర్లు విద్యాసంస్థలకు సంబందించిన బస్సులు నడుపరాదని తెలియజేశారు.

## జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడు గ్రామంలో మండల జనసేన నాయకులు ఈ ఎన్నికలలో కూటమి గెలిస్తే మద్దిపాడు నుండి శింగరకొండలో శ్రీ ప్రసన్నజనేయస్వామి వారి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తామని అనుకున్నారు. శనివారం మద్దిపాడు మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుండి పాదయాత్రను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, మండవ జయంత్ బాబు, గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ రఘు బాబు, అరేం వెంకటేశ్వర్లు, దమ్ము సురేష్, ఎంపీటీసీ దుర్గ భవాని, దేవబత్తిన ప్రసాద్, నువ్వల శివ కృష్ణ, తిరుమలశెట్టి చిరంజీవి, మండవ గోపి, అంగళకుర్తి నరసింహారావు, ఏడుగుండ్ల సత్యం, శివశంకర్ వరప్రసాద్, రావి విజయ్, దరిమడుగు నాగరాజు, కోట సుధాకర్, మండల టీడీపీ, జనసేన నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెమలిగుండ్ల రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం టీడీపీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29న జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 29వ తేదీన కనిగిరి కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి కోర్టు న్యాయమూర్తి,మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర అన్నారు. పోలీసులు రాజీ పడదగ్గ కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించి, ఎక్కువ కేసులు రాజీ చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే ఇరు పక్షాలకూ గెలుపే ఉంటుందని తెలిపారు.

## ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఒంగోలు రూరల్ సీఐ టి.ఎక్స్.అజయ్ కుమార్ చెప్పారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని ఎమ్మార్వో కార్యాలయంలో ముస్లిం పెద్దలతో శనివారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ గోవద చేయొద్దని సూచించారు. ఎలాంటి గొడవలు లేకుండా పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేష్, ఎమ్మార్వో అనురాధ, వెటర్నరీ డాక్టర్ మాధవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో రిమ్స్‌లో సమస్యలపై సమీక్ష చేస్తా

### ఎమ్మెల్యే దామచర్లను కలిసిన రిమ్స్ సూపరిండెంట్ దుర్గ, వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలు



ఒంగోలు,మేజర్‌న్యూస్: త్వరలో రిమ్స్‌లో సమస్యలపై సమీక్ష నిర్వహిస్తానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం దామచర్లను ప్రిన్సిపాల్ డా. ఏడుకొండల రావు, జిజిహెచ్ సూపరిండెంట్ డా. దుర్గా దేవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిమ్స్ వైద్యశాలను సందర్శించాలని కోరారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిజిహెచ్ ప్రజలకి మంచి సేవలు అందించేందుకు త్వరలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని దామచర్ల సూచించారు.

## సుబ్బారావును పరామర్శించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కిమ్స్‌లో వైద్యశాలలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులు గుమ్మళ్ళ సుబ్బారావుని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దామచర్ల వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కరించడానికె మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు బాధ్యతగా పనిచేయాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సరసం సమావేశాన్ని విధిగా అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమైతే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. మండల కేంద్రమైన వెలిగండ్లలో తొమ్మిది సీసీరోడ్లు లేవని ఆయన దృష్టికి తీసుకెళ్లగా త్వరలో పరిష్కరిస్తానని ఆయన అన్నారు. రాళ్లపల్లిలో గత మూడు రోజుల నుంచి త్రీఫేస్ విద్యులేనందున బావుల మోటర్ ఆడానందన రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకెళ్లగా ఏయి త్వరలోనే పరిష్కరిస్తానని అన్నారు స్థాయి అధికారుల నుండి శాఖల వారీగా పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు




ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, ఎంపీడీవో సిహెచ్.రామచంద్రరావు, తాసిల్దార్ డేనియల్, ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సలామాన్ రాజ్, మాజీ సర్పంచ్ సాన జైపాల్ రెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య, కర్నాటి భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు, రేపు జిల్లాలో మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు, రేపు ప్రకాశం జిల్లాలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటించనున్నట్లు మాగుంట కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నేడు సాయంత్రం 7 గంటలకు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో దామచర్ల సత్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో జరుగు విజయోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో కలసి పాల్గొంటారు. రాత్రి 9 గంటలకు తిరిగి ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 17వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 8.30కి మార్కాపురంలో డా. హర్ష వర్ధన్ రెడ్డి శ్రీహర్ష హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డితో కలసి పాల్గొంటారని తెలియజేశారు.

## శ్రీగిరి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 28 వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ నిర్వాహకులు శనివారం సాయంత్రం శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు శ్రీవారికి సహస్ర నామార్చన నిర్వహించారు. తిరుమలకు చెందిన పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కావించారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, వాస్తు హోమం, ధ్వజ దండ, ధ్వజ పట గరుడ ప్రతిష్ఠ తీర్మానము కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీకుమారి పర్యవేక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసారు. కలియుగ ప్రత్యక్ష దైవం.. బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించి భక్తులు తన్మయత్వంతో గోవింద నామ స్మరణ చేసారు. శ్రీ మహావిష్ణు సహస్ర నామ పారయణలో పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**16వ తేదీ కార్యక్రమాల వివరాలు....**

శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజయిన ఆదివారం ఉదయం


రక్షా బంధనం, భేరీపూజ, ధ్వజారోహణం, విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం కుంభ పూజ, బలి హోమంతోపాటు శ్రీవారికి శేష వాహన సేవ సందర్భంగా రంద శరణ్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ హైదారాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే శ్రీవారి ఆర్జిత సేవలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు సూచించారు.



## బాపట్ల పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా:ఎంపీ

పంగులూరు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చేయడంతో పాటు అద్దంకి అసెంబ్లీ నియోజవర్గ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం బాపట్లలోని ఆయన నివాసంలో పంగులూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు. బాపట్ల ఎంపీగా విజయం సాధించినందుకు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం ను తన శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేస్తానని, ఇందులో భాగమైన అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గంను కూడా అభివృద్ధి చేస్తానని హామీ యిచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తనకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి తన విజయానికి కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీని కలిసిన వారిలో



తెలుగుదేశం నాయకులు డైయిరీ మాజీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు ,చింతల సహదేవుడు, పార్టీ ఎస్సీ సెల్ నియోజవర్గం అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, కల్లం వారి పాలెం పార్టీ అధ్యక్షులు గుదిబండ్ల చిన్న ఆదిరెడ్డి, పార్టీ నాయకులు అల్లం నేని బ్రహ్మానంద స్వామి, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు (చిన్న), పార్టీ నాయకులు ఎల్లాల నాగిరెడ్డి, బాచిన చౌదరి బాబు తదితరులు ఉన్నారు.

## పేస్ అధ్యాపకుడికి డాక్టరేట్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజిలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన యం.జానకిరామ్ కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను అందుకోవడం జరిగిందన్నారు. డా.సర్ధార్ గిగ్లోత్ గైడెన్స్‌లో ఏ స్టడీ ఆన్ మార్కెటింగ్ స్ట్రాటజీస్ ఆఫ్ హోటల్ ఇండస్ట్రీస్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్‌ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్ధిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జి.వి.కె.మూర్తి, డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ డా.టి.రామచైతన్య, డీన్ ఆఫ్ అకడమిక్స్ డా.యం. అప్పారావు, ఎంబిఎ విభాగాధిపతురాలు డా.టి.మేరీ జోన్స్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియచేశారు.






## రైతులకు శిక్షణ తరగతులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెలుగు కార్యాలయం శనివారం రైతులకు శిక్షణ కార్యక్రమం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా ఆత్మ 2024-25 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ఖరీఫ్ సీజన్లో సాగు చేసే ప్రధాన పంటలలో అధిక దిగుబడి సాధించేందుకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటిని అధిగమించుటకు రైతులకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల వ్యవసాయ అధికారి డి.హరిజవహర్లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా రైతులకు అవగాహన కల్పించుటకు ఒంగోలు జిల్లా వనరులకార్యాలయం నుండి వ్యవసాయ అధికారులైన ఏ.శైలజా రాణి జీవన ఎరువులు సేంద్రియ ఎరువులు జీవ శిలీంద్ర నాశనులు మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారిణి వివి శేషమ్మ ప్రధాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ నుండి అధికారి పి.ఆదిరెడ్డి పాల్గొని ఉద్యాన పంటలలో ఆశించే చీడపీడల నివారణ ఉద్యాన శాఖలో అందుబాటులో ఉన్న పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రధాన పంటలకు సంబంధించిన కర దీపికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నవోలుపై కేసు నమోదు చేయాలి

**-టిడిపి పరిశోధన, సమాచార కమిటి సభ్యులు తోపూరి గంగాధర్**

మంగళగిరి, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు, నారా లోకేష్‌లపై పొన్నవోలు సుధాకర్ రెడ్డి, యుట్యూబ్‌లో విడుదల చేసిన వీడియోలలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ..పొన్నవోలుపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలంటూ మంగళగిరిలో రూరల్ పోలీస్ స్టేషన్ లో తెదేపా పరిశోధన, సమాచార కమిటీ సభ్యులు తోపూరి గంగాధర్ పిర్యాదు చేశారు. జగనన్నను వేటాడారని, జగన్ ను చంపేస్తే ఏందని చంద్రబాబు అన్నట్లు పొన్నవోలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని గంగాధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి రైతులు ఇచ్చిన 33 వేల ఎకరాలలో 35 ఇంచులు కూడా తను, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులను టచ్ కూడా చేయనీయలేదని గప్పాలు కొంటుకున్నాడు. పొన్నవోలుకు, ఆర్.కెకు రూ.150 కోట్లు ఆఫర్ ఇచ్చారని పొన్నవోలు చెప్పాడు. తనకు రూ. 150 కోట్లు ఆఫర్ ఎవరిస్తానన్నారో, అందుకు ఆధారాలేంటో పొన్నవోలు బయటపెట్టాలి. పొన్నవోలు అదనపు అడ్వకేట్ జనరల్ గా ఉండి వైసీపీ కార్యకర్తలా జగన్ రెడ్డికి కొమ్ముకాశాడు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి నేరపూరితమైన అభ్యంతరకరమైన, సత్యదూరమైన, ఆధార రహితమైన మాటలతో, వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు విఘాతం కలిగించుటకు, అల్లర్లను కొట్లాటలను సృష్టించుటకు, ప్రయత్నించిన పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఎఫ్.ఐ.ఆర్ నమోడు చేసి సముచిత చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. గంగాధర్‌తో తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని వందనాదేవి, అడ్వకేట్ ఆలా చంద్రశేఖర్ మంగళగిరి రూరల్ పోలీసులను కలిశారు.



## పాఠ్యపుస్తకాలు పంపిణీ

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని తెల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు ఎం.నీతమ్మ అధ్యక్షతన పిఎంసి చైర్మన్ మారం సత్యనారాయణరెడ్డి గ్రామ టిడిపి నాయకులు పాల్గొని 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మాత్రమే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఉచితంగా లభిస్తాయి అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి గౌరవం తీసుకొస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీను, మారం పెద్ద నాగిరెడ్డి, బండారు బ్రహ్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన ప్రభుత్వ వైద్యశాలను గాడిలో పెట్టండి

- అస్తవ్యస్తంగా బొట్లగూడూరు ప్రభుత్వ వైద్యశాల
- తీరు మార్చుకోకపోతే వైద్య శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తా
- డిఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేసిన కోటపాటి
- ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించిన కోటపాటి జనార్ధన్‌రావు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్ల గూడూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యుల నిర్లక్ష్యంతో వైద్యశాల గాడి తప్పిందని గాడిద తప్పిన వైద్యశాలను గాడిలో తక్షణమే పెట్టాలని డీఎంహెచ్ ఓ సురేష్ కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనారావు వినతి పత్రం అందజేశారు. బొట్లగూడూరు ప్రభుత్వ వైద్యశాలలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని మండలంలోని బొట్లగూడూరు, రేణిమడుగు, మోపాడు, అపమాపురం, కంబాలదిన్నె గ్రామస్తులు కోటపాటి జనార్ధన రావు దృష్టికి తీసుకురావడంతో శనివారం బొట్లగూడూరు ప్రభుత్వ వైద్యశాలను శనివారం తనిఖీ చేశారు. ఆ సమయంలో వైద్యశాలలో డిఎంహెచ్‌ఓ సురేష్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సృజనలు ఉండడంతో వైద్యశాలలో జరుగుతున్న బాగోతంపై వారికి వివరించి సమగ్ర సమాచారంతో వినతిపత్రం అందజేశారు. తక్షణమే ప్రభుత్వ వైద్యశాలను అందుబాటులో తీసుకొచ్చి సేవలు విస్తృతం పరచాలని తీరు మార్చుకోకపోతే ఎమ్మెల్యే, వైద్యశాఖ మంత్రి, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఆడుసుమల్లి ప్రభాకర్,యరగొర్ల బాల, అనపర్తి శశిమహేశ్వరరావు, కోటపాటి నరసింహారావు, కోటపాటి వెంకటేశ్వర్లు, గూడూరి రమేష్, రాయవరపు శ్రీకాంత్, పార వెంకటేశ్వర్లు, కందిమల్ల చెంచు జగన్నాథం, గుర్రాల





నాగేశ్వరరావు, కోటపాటి రాజా, కోటపాటి రాము, వెంకటాద్రి, పెదమాల్యాద్రి, రేగలగడ్డ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగ శుద్ధ జల కేంద్రాన్ని పరిశీలించిన కోటపాటి

పామూరు మేజర్‌న్యూస్: బొట్లగూడూరు గ్రామంలో గత టిడిపి ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రం నిరుపయోగంగా ఉండడంతో శుద్ధ జల కేంద్రాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన రావు పరిశీలించారు. మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో గత టిడిపి హయంలో నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని శనివారం కోటపాటి జనార్ధన్ రావు గ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఐదేళ్లుగా శుద్ధ జల కేంద్రాన్ని పట్టించుకోకపోవడంతో పంచాయతీ ప్రజలు మంచినీటి కోసం చాలా ఇక్కట్లకు గురయ్యారన్నారు. సొంత నిధులు విచ్చించి త్వరలో వినియోగం లోకి తీసుకొస్తానని గ్రామస్తులకు తెలిపారు. దీంతో గ్రామస్తులు కోటపాటి జనార్ధన రావును అభినందించారు. కోటపాటి నరసింహారావు, కోటపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముత్తుములకు అభినందనలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి గిద్దలూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నికైన ముత్తుముల అశోక్ రెడ్డి కి ప్రకాశం జిల్లా, గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు ఆయన స్వగృహంలో కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అశోక్ రెడ్డి టెన్నిస్ క్రీడకు సంబంధించి మంచి అవగాహన కలిగిన క్రీడాకారుడు అందువల్ల టెన్నిస్ క్రీడను మరింత అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.కె.మోహన్ రెడ్డి, గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్



సి.హెచ్.రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.వి.రాఘవులు, ఉపాధ్యక్షులు శివప్రసాద్, కోశాధికారి ఖాదర్ బాషా, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాసులు, కోటయ్య గౌడ్, టపా ఖాదర్ వలీ, డాక్టర్ సతీష్, మురళి మోహన్ రెడ్డి, మహేష్, రంగయ్య, శ్రీధర్ మొదలగు టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయాన్ని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథా లయంలో ఎక్కువ మంది సభ్యులను చేర్పించి గ్రామ పంచాయతీ నుండి వచ్చే సెస్ సక్రమంగా సంస్థకు జమ అయ్యేలా కృషి చేయాలని గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావుకు సూచించారు. అనంతరం రికార్డులు, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## సంతమాగులూరు సిఐ, ఎస్ఐలకు జిల్లా ఎస్పీ మెమెంటు అందజేత

సంతమాగులూరు, మేజర్ న్యూస్: 2024 సంవత్సరం మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విశేష ప్రతిభ కనబరిచి సమస్యాత్మక మండలంలో ఎటువంటి అలజడలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ప్రతిభ కనబరిచిన సంతమా గులూరు సిఐ నరసింహారావుకు ఎస్సై సురేష్ లను బాపట్ల జిల్లా ఎస్పీ గోకుల్ జిందాల్ ప్రశంసా పత్రంతో పాటు మెమెంటోని అందజేసి సత్కరించారు ఒకటి రెండు చిన్న చిన్న సంఘటనలు





మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో మండలంలో అధికారులు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఈ సందర్భంగా సిఐ నరసింహారావు ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఎన్నికల రోజు అంతకుముందు రోజులలో సమస్య ఆత్మక గ్రామాలలో పోలీసు మార్చ్ నిర్వహించడం గ్రామాలలో నాయకులతో మాట్లాడి ప్రజల సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని అన్నారు.

## ఓణీల వేడుకలో ఉడుముల

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: కాట్రగుంట పంచాయితీలో శనివారం వైసీపీ నాయకులు గంగిరెడ్డి వెంకటేశ్వళు ్లరెడ్డి కుమార్తె ఓణీల ఫంక్షన్‌లో ముఖ్య అతిథిగా కంభం మాజీ



ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి. ఈ కార్యకమలో మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, సొసిట్రీ పెసిడెంట్ కామసాని వెంకటేశ్వళు ్లరెడ్డి, సేవాదళ జిల్లా కార్యదర్శి సీసీసీఆర్ శ్రీనివాసులు రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవ రెడ్డి , ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వళ్లురెడ్డి , కల్లం దిబ్బారెడ్డి వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన వెన్న

పొదిలి మేజర్ న్యూస్:తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నాహనుమారెడ్డి, ఆయన సతీమణి తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర తదితరులు పాల్గొన్నారు.

